W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



21-4-2026

వరంగల్



## అభివృద్ధి పనులకు శ్రీకారం.. పేదల సొంతింటి కల సహకారం

పరకాల నియోజకవర్గం బల్దియా పరిధి లోని 15, 16 వ డివిజన్ల పరిధి లోని ధర్మారం మొగిలిచెర్ల, పోతరాజు పల్లి గరీబ్ నగర్ ధర్మారం ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు, స్టాంప్ డ్యూటీ నిధులు రూ.2 కోట్ల 70 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్ లు, ఇంటర్నల్ లైన్ నిర్మాణాల అంతర్గత డ్రైన్ లతో పాటు 16 డివిజన్ ధర్మారం లో జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా.



## ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుంది

హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి మరో కీలక అడుగు పడింది. సోమవారం హసన్పర్తి మండల పరిధి లోని పి.ఏ.సి.ఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన హసన్పర్తి డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ , ఎంపీ కడియం కావ్య , కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యా బోధన, వసతులను పరిశీలించిన కలెక్టర్

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారం మొదటి రోజున జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద నల్లబెల్లి మండలం, మూడు చెక్కలపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి, ఆహార నాణ్యత, విద్యా బోధన వంటి అంశాలను పరిశీలిం చారు. పిల్లల ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయించాలని హెడ్మాస్టర్ కు సూచించారు.

# ప్రమాదాల నివారణే మా లక్ష్యం





హన్మకొండ జిల్లా లోని హసన్‌పర్తి మండలం 66వ డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రమాదాల నివారణ పై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఫోకస్ పెట్టారు. డివిజన్ ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్డు వెడల్పు ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద చెరువు మూల మలుపు వద్ద తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకుని ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. సుమారు రూ.1 50 కోట్ల నిధులతో చేపట్టిన ఈ పనులకు ఇటీవల ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేయగా, సోమవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య , హన్మకొండ డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణాల భద్రతే తమ ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ముఖ్యంగా హసన్‌పర్తి పెద్ద చెరువు మలుపు వద్ద గత రెండేళ్లుగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను అత్యవసరంగా చేపట్టినట్లు తెలిపారు. '

మహా వరంగల్ బ్యూరో

02

FOLLOW: @ANNTELUGU

21-4-2026

WWW. EPAPER.MAHAADAILY.COM

వరంగల్

మహా పత్రిక

ANN తెలుగు

## సప్లమెంటరీ పరీక్ష ఫీజు గడువు పెంపు

- డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్
- 23వ తేదీ వరకు చెల్లించుటకు బోర్డు ఆదేశాలు

**మహా వరంగల్ బ్యూరో:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సం. సప్లమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదీని ఏప్రిల్ 23 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు సెక్రటరీ ఆదేశాల మేరకు ఈ నెల 20 వరకు ఉన్న సప్లమెంటరీ పరీక్ష ఫీజు గడువును 23 వ తేదీ వరకు మార్చినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫెయిలైన విద్యార్థులు, మార్కుల ఇంప్రూవ్ మెంట్ కోసం దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యాలను, ప్రిన్సిపాల్ల ను వెంటనే సంప్రదించి పరీక్ష ఫీజులు చెల్లించాలని కోరారు.

## ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుంది

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**మహా వరంగల్ బ్యూరో:** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి మరో కీలక అడుగు పడింది. సోమవారం హసన్పర్తి మండల పరిధి లోని పి.ఏ.సి.ఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన హసన్పర్తి డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ , ఎంపీ కడియం కావ్య , కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ నూతన బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు, డిపాజిట్ సేవలు, ఇతర ఆర్థిక సౌకర్యాలను పొందేందుకు ఈ బ్రాంచ్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంకులు ప్రధాన వనరులుగా పనిచేస్తాయని, రైతులు ఈ అవకాశాన్ని సమర్ధవంతంగా వినియోగించుకొని తమ వ్యవసాయ మరియు ఉపాధి కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, పిఏసిఎస్ ఇంచార్జ్ జగన్మోహన్ రావు, డిసిసిబి డిడి రవీందర్ , ఏవో అనురాధ, ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మండల గ్రామస్థాయి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం.. పేదల సొంతింటి కల సహకారం



**మహా వరంగల్ బ్యూరో:** పరకాల నియోజకవర్గం బల్దియా పరిధి లోని 15, 16 వ డివిజన్ల పరిధి లోని ధర్మారం మొగిలిచెర్ల, పోతరాజు పల్లి గరీబ్ నగర్ ధర్మారం ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు, స్టాంప్ డ్యూటీ నిధులు రూ.2 కోట్ల 70 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్ లు, ఇంటర్నల్ లైన్ నిర్మాణాల అంతర్గత డ్రైన్ లతో పాటు 16 డివిజన్ ధర్మారం లో జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో నిర్మించిన మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ ను స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న పలువురు లబ్ధి దారుల గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్, ఎమ్మెల్యే రేవూరి పాల్గొని సదరు గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మేయర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సుంకరి మనీషా శివ కుమార్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ సంతోష్ బాబు డి ఈ లు రంగారావు సతీష్ పి సి బి డైరెక్టర్ దయాకర్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ యాదగిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### ఘనంగా బసవేశ్వరుడి జయంతి వేడుకలు



**హన్మకొండ మహా:** మహనీయుడు, మహాత్మా బసవేశ్వరుడి 893 జయంతి వేడుకలను సోమవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు మహాత్మా బసవేశ్వరుడు ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహా స్వామి, పలువురు వీర శైవ లింగాయత్ నాయకులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలి

**మహా వరంగల్ బ్యూరో:** పరకాల నియోజకవర్గం బల్దియా పరిధి లోని 15, 16 వ డివిజన్ల పరిధి లోని ధర్మారం మొగిలిచెర్ల, పోతరాజు పల్లి గరీబ్ నగర్ ధర్మారం ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు, స్టాంప్ డ్యూటీ నిధులు రూ.2 కోట్ల 70 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్ లు, ఇంటర్నల్ లైన్ నిర్మాణాల అంతర్గత డ్రైన్ లతో పాటు 16 డివిజన్ ధర్మారం లో జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో నిర్మించిన మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ ను స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకున్న పలువురు లబ్ధి దారుల గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్, ఎమ్మెల్యే రేవూరి పాల్గొని సదరు గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మేయర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్



సుంకరి మనీషా శివ కుమార్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఈ ఈ సంతోష్ బాబు డి ఈ లు రంగారావు సతీష్ పి సి బి డైరెక్టర్ దయాకర్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ యాదగిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే మా లక్ష్యం

**ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల**



**మహా వరంగల్ బ్యూరో:** హన్మకొండ జిల్లా లోని హసన్‌పర్తి మండలం 66వ డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రమాదాల నివారణ పై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఫోకస్ పెట్టారు. డివిజన్ ప్రజల చిరకాల కోరిక అయిన రోడ్డు వెడల్పు ఆధునిక సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద చెరువు మూల మలుపు వద్ద తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకుని ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. సుమారు రూ.1 50 కోట్ల నిధులతో చేపట్టిన ఈ పనులకు ఇటీవల ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేయగా, సోమవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య , హన్మకొండ డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల ప్రాణాల భద్రతే తమ ప్రభుత్వ ప్రధమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ముఖ్యంగా హసన్‌పర్తి పెద్ద చెరువు మలుపు వద్ద గత రెండేళ్లుగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను అత్యవసరంగా చేపట్టినట్లు తెలిపారు. "ఇకపై ఒక్క ప్రాణం కూడా రోడ్డు ప్రమాదాల్లో కోల్పోకూడదనే సంకల్పంతో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో వాహనదారులకు, ప్రయాణికులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించేందుకు సెంటర్ లైటింగ్ ఎంతో కీలకమని, తద్వారా ప్రమాదాల శాతం గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో నగర సౌందర్యం కూడా మరింత పెరుగుతుందని తెలిపారు. హసన్‌పర్తిలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రోడ్లు, లైటింగ్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దశలవారీగా ప్రతి ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి పనులు కొనసాగుతాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో 66వ డివిజన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి పథం లక్ష్యంతో ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేస్తోంది. ఎక్కడా వెనుకబాటు లేకుండా ప్రతి డివిజన్‌కు సమాన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీ పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు గొర్రె కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, విజయ్, పలువురు నాయకులు కార్యకర్తల తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**హనుమకొండ మహా:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు జిల్లా కలెక్టర్ ఎన్. రవి వినతులను స్వీకరించారు. ప్రజలు వినతులను అందిస్తూ సమస్య గురించి కలెక్టర్, అదనపు కలెక్టర్లకు తెలియజేయగా వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహనిర్మాణ, మున్సిపల్, తదితర శాఖలకు సంబంధించి 129 అర్జీలు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా వడగాలుల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పక్షులు పశుసంపదకు కూడా నీటి వనరులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పరకాల ఆర్డిఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయి రిజిస్ట్రేషన్లకు అవినీతి కలెక్షన్లు ఫుల్



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ నేపథ్యంలోనే పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు జరిపిన దాడుల్లో ఇద్దరు సబ్-రిజిస్ట్రార్ల అక్రమ వసూళ్ల బాగోతం బట్టబయలైంది. సబ్-రిజిస్ట్రార్-×× దావులూరి ఆనంద్, సబ్-రిజిస్ట్రార్-× జలమాపురం రామనరసింహారావు తమ ఏజెంట్లుగా సుమారు 20 మంది ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లను అనధికారికంగా కార్యాలయంలోనే పెట్టుకుని, వారి ద్వారా రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజల నుంచి భారీగా లంచాలు డిమాండ్ చేస్తూ.. ఆ మొత్తాన్ని ఫోన్ పే, యూపీఐ తో పాటు నగదు రూపంలో దర్జాగా తమ ఖాతాలకు మళ్లించుకున్నట్లు విచారణలో తేలింది. ఏప్రిల్ 2వ తేదిన జరిగిన ఆకస్మిక తనిఖీల్లో ఈ దళారుల వద్ద లభించిన లెక్కచూపని రూ.47,450 నగదుతో పాటు, అధికారుల మొబైల్ ఫోన్లను సీజ్ చేసి విశ్లేషించగా కళ్లు చెదిరే వాస్తవాలు వెలుగుచూశాయి. ముఖ్యంగా దావులూరి ఆనంద్ మొబైల్ గ్యాలరీలో కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే రూ.16,23,000 మేర లంచాలు వసూలు చేసినట్లు రాసిపెట్టుకున్న చేతిరాత చిట్టాలతో పాటు, మొత్తం రూ.44,28,625 అక్రమ లావాదేవీల డిజిటల్ ఆధారాలు లభ్యం కాగా, రామనరసింహారావుకు సంబంధించి మరో రూ.74,000 లావాదేవీలు బయటపడ్డాయి. ఈ అవినీతి సంపాదనతో దావులూరి ఆనంద్ ఏకంగా హనుమకొండ నక్కలగుట్టలోని కపిల్ కాకతీయ టవర్స్ లో తన కుటుంబ సభ్యుల పేరిట సుమారు రూ.7.2 కోట్ల విలువైన రెండు వాణిజ్య సముదాయాలను కొనుగోలు చేసినట్లు అధికారులు పక్కా ఆధారాలతో గుర్తించారు. తమ అధికార దుర్వినియోగానికి పాల్పడి వ్యవస్థీకృతంగా లంచాలు మేసిన ఈ ఇద్దరు అవినీతి అధికారులను ఏప్రిల్ 20 వ తేదీన అరెస్టు చేసి, వరంగల్ లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు దర్యాప్తు సంస్థ అధికారికంగా వెల్లడించింది.

# కేంద్ర సహాయ మంత్రిని కలిసిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి





**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ తొలిసారిగా సోమవారం కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు నిర్వహించబోవు ఏ కార్యక్రమానికైనా అందుబాటులో ఉండి క్రమశిక్షణ గల కార్యకర్తగా నాయకుడిగా వరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, రాష్ట పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలిపారు. మీ సహకారం తో పాటు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లక్ష్మణ్ మార్గదర్శంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతలను గౌరవిస్తూ ఎటువంటి కార్యక్రమాలైనా పార్టీ ఆదేశాల మేరకు వాటిని బాధ్యత, నిబద్ధతతో నిర్వర్తించాలని ఒక నిజాయితీ గల కార్యకర్తగా నాయకుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగని జగదీశ్వర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పశికంటి రవీంద్ర ప్రసాద్ , కరీంనగర్ వాస్తవ్యులు, కాశిబుగ్గ బిజెపి మండల అధ్యక్షుడు అపురూప రజినిష్ నేత , డాక్టర్ రణధీర్ తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్

**మహా వరంగల్ బ్యూరో:** హన్మకొండ పరిధి లో రెండు రోజుల పాటు నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈ ఈ రవి కుమార్ నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే యు సి క్రాస్ రోడ్డు నుండి మంగళి వాగు వరకు ఇటీవల కొత్త గా 300 ఎం ఎం డయా పైప్ లైన్ వేయడం జరిగిందని ఇట్టి పైప్ లైన్ కు నల్లా కనెక్షన్ లు అమర్చవలసి ఉన్నందున హన్మకొండ పరిధి లోని లష్కర్ సింగారం, గోపాల్పూర్ రోడ్డు, మాధవ నగర్ కాలనీ, సమ్మయ్య నగర్ , సరస్వతి నగర్,ఆదర్శ కాలనీ, ఇంజనీర్స్ కాలనీ, నయీమ్ నగర్, మూడు చింతల్, పోచమ్మ గుంట, హనుమాన్ నగర్, ప్రేమ్ నగర్ కాలనీ,శ్రీనగర్ కాలనీ, అపూర్వ కాలనీ,సగర వీధి , ఈద్గా రోడ్డు, జాగృతి కాలనీ , పేగడపల్లి డబ్బాలు ప్రాంతాల్లో రెండు రోజుల పాటు (మంగళ, బుధ వారాల్లో ) నీటి సరఫరా ను నిలిపి వేస్తున్నట్లు ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఈ. ఈ కోరారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం



**మహా వరంగల్ బ్యూరో:** ఖిల్లా వరంగల్‌లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచారణ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6గ్యారంటీ లలో భాగంగా గృహలక్ష్మి పథకం లో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వార తూర్పు కోట ముదిరాజ్ కాలనీలో లబ్ధిదారుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ నూతన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కల సహకారం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా సొంతింటిని పూర్తి చేసుకుంటున్నారని. లబ్ధిదారులు చాలా ఆనందంగా ఉన్నారని. ముఖ్యంగా తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు, మంత్రి కొండా సురేఖ సహకారం తో డివిజన్ లో 248 మందికి ఇండ్లు మంజూరు అయ్యాయని త్వరలో అందరి ఇండ్లు పూర్తి చేసుకొని సొంత్తిట్లో జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోయిని దూడయ్య, సంగరాబోయిన చందర్, బెడద వీరన్న, మైదం లత, మీడిదుల రాణి, మాదాసు మధు, లతో పాటు ఏఈ హారిక రెడ్డి, బిల్ కలెక్టర్ పూర్ణచందరు స్థానిక నాయకులు కలకొట్ల కుమార్,వీరన్న, ఐలయ్య,కందిమల్ల భూషణ్, రావుల రమేష్, రాజు,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బసవ జయంతి వేడుకలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవ జీవితం, సూత్రాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.సమానత్వం, సామాజిక న్యాయం, నైతిక విలువలను ప్రోత్సహించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు.ప్రతి ఒక్కరూ మహాత్మా బసవ ఆదర్శాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన సందేశాలను గ్రహించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# అదనపు డీసీపీగా పదోన్నతి పొందిన శుభం ప్రకాష్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పీ గా 10 నెలల పాటు నీతి నిజాయితీ నిబద్ధత తో పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించి సహచర అధికారులకు ఆదర్శంగా నిలిచి వరంగల్ నగర ప్రజల గుండెల్లో నిలిచిపోయి ప్రస్తుతం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అనతి కాలంలోనే అదనపు డీసీపిగా పదోన్నతి పొంది నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయిన శుభం ప్రకాష్ ను సోమవారం ఆయనకు వీడ్కోలు పలికేందుకు వరంగల్ సబ్ డివిజన్లోని మూడు పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్ లు ఎంఎ షుకూర్, ఎన్ కరుణాకర్ రావు, బొల్లం రమేష్, ఎస్సైలు, తో పాటు శ్రీ ధన మైసమ్మ ఆలయ అధ్యక్షులు పోలీస్ తోట బాబన్న వీరి తో పాటు వరంగల్ మహా పత్రిక ప్రతినిధి ఈద. శ్రీనాథ్ పదోన్నతి పొందిన అదనపు డీసీపీ శుభం ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి మిఠాయిలు తినిపించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పాఠశాలలో విద్యా బోధన, వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారం మొదటి రోజున జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద నల్లబెల్లి మండలం, మూడు చెక్కలపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి, ఆహార నాణ్యత, విద్యా బోధన వంటి అంశాలను పరిశీలించారు. పిల్లల ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయించాలని హెడ్మాస్టర్ కు సూచించారు. విద్యార్థినుల డార్మెంటరీ హాలును సందర్శించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని , అదేవిధంగా మరుగుదొడ్లు బాత్రూం లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా సూచించారు. వంటగదిలోని కూరగాయలు, పప్పు దినుసులు, కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించి పరిశుభ్రత తప్పని సరిగా పాటించాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ 8,9వ తరగతి విద్యార్థినులకు మోటివేషన్ క్లాస్ ,తో పాటు ఎలాంటి ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ ఆలైవ్ కార్యక్రమం పూర్తి అయిందని, అందులో డ్రైవింగ్ లో పాటించవలసిన జాగ్రత్తలు..సురక్షిత ప్రయాణం పై మీ తల్లి దండ్రులకు ఉత్తరం ద్వారా జాగ్రత్తలు తెలుపాలని, తద్వారా ప్రమాదాలను నివారించగలమని పేర్కొన్నారు.అనంతరం సంబంధిత స్కూల్ యాజమాన్యం, అధికారులతో సమీక్ష నిర్వహించి, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంక్షేమ శాఖలు మరింత శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణా, సర్పంచ్, ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్, వార్డెన్ స్వరూప, సంబంధిత శాఖలఅధికారులు,టీచర్లు పాల్గొన్నారు.



# అటవీ వన్యప్రాణుల సంరక్షణ కమిటీ సమావేశం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన వన మహోత్సవం, అటవీ వన్యప్రాణుల సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ భూమి పరిరక్షణ, ఆర్ఓఎఫ్ఆర్ సంబంధిత అంశాలు, రెవిన్యూ – అటవీ సరిహద్దు సమస్యలు, వాల్టా చట్టం అవగాహన తో పాటు చెట్లను సంరక్షించే బాధ్యత తీసుకుంటూ అవగాహనను విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. అడవులు, వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. జిల్లాలో వన్యప్రాణుల సంరక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అటవీ సంపదను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణిలు సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గార్బేజ్ పికింగ్ స్టిక్‌తో చెత్త సేకరణ సులభం



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్బేజ్ పికింగ్ స్టిక్ వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గార్బేజ్ పికింగ్ స్టిక్ ఉపయోగించడం ద్వారా నేల పై ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, చిత్తుకాగితాలు వంటి చెత్తను ఎలాంటి ఇబ్బంది లేకుండా సులభంగా సేకరించవచ్చని పేర్కొన్నారు. సేకరించిన చెత్తను సక్రమంగా భద్రపరచి రీసైక్లింగ్ కు పంపించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని సూచించారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం కూడా సులభమవుతుందని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చెత్త ఎక్కువగా పోగయ్యే సంస్థలకు, ఎక్కువ మంది పనిచేసే ప్రాంగణాలకు, ఆసుపత్రులకు ఈ స్టిక్స్ చాలా ఉపయోగకరంగా ఉంటాయి అదరపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యా రాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిటీవో పుష్పలత తదితరులు ఉన్నారు.

# రబీ 2026-27 సంవత్సరానికి వరిధాన్యం కొనుగోలు పై సమీక్ష



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలో రబీ 2026--27 సంవత్సరానికి సంబంధించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియలను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో హమాలీల సంఖ్యను 30 నుంచి 40 మందికి పెంచి, పనులు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి, వారికి సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం తాగునీరు, నీడతో పాటు ఓ ఆర్ ఎస్ అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు, సుమ, ఉమారాణి, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశంలో అతి పెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమం

**మహా వరంగల్ బ్యూరో:** దేశంలో అతి పెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమం "జనాభా గణన 2027" అని బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు.బల్దియా ప్రధాన కార్యాలయం లో సోమవారం జనాభా గణన లో భాగం గా ఆన్ లైన్ లో తమ వివరాలు నమోదు చేయడానికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనాభా గణన లో భాగం గా తెలంగాణ రాష్ట్రం లో మే 11 నుండి జూన్ 9 వరకు తొలి దశ ప్రారంభించబడుతుందని ఇందులో భాగం గా ప్రతి ఇంటి సమాచారం నమోదు చేయబడుతుందని ఇందు లో భాగం గా ఇంటి పరిస్థితి, సౌకర్యాలు మరియు ప్రాథమిక సమాచారం సేకరించడం జరుగుతుందని కార్పొరేషన్ కు చెందిన అధికారులు సిబ్బంది ఏప్రిల్ 26 నుండి మే 10 లోగా తప్పకుండా స్వీయ గణన చేసుకోవాల్సి ఉంటుందని ఇందుకోసం ఆన్లైన్ పోర్టలు (ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ) సందర్శించి ఎస్ ఈ ఐడి పొందాలని, ఎన్యూమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు, ఎన్యూమరేటర్ తో ఎస్ ఈ ఐడి ని పంచుకోవాలని సమాచారం పూర్తిగా సురక్షితం గా ఉంటుందని ,జనాభా లెక్కల చట్టం, 1948 ప్రకారం మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, జనాభా గణన రెండవ దశ ఫిబ్రవరి 2027లోనిర్వహించబడుతుందని అదనపు కమిషనర్ తెలిపారు.